

# తెలంగాణలో బీసీ ఉద్యమ చైతన్యం

## ❑ తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

**హైదరాబాద్, సెప్టెంబర్ 22, నవభూమి ప్రతినిధి-** తెలంగాణలో బీసీ చైతన్యం మొదలైందని బీసీలంతా సంఘటితమవుతున్నారని తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు బీసీలు ఐకమత్యంతో కదిలితే మన వాటా మనం సాధించుకోగలుగుతామని ఆయన తెలిపారు. విశ్వకర్మ జయంతి యజ్ఞోత్సవం సందర్భంగా ఆదివారంనాడు ఉప్పల్ భగాయత్ లోని విశ్వకర్మ ఆత్మగౌరవ భవన ప్రాంగణంలో జరిగిన విశ్వకర్మల భారీ బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్, బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర బిజెపి రాష్ట్ర నాయకుడు ఆచారి విశ్వకర్మ, ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ చైర్మన్ లాల్కోట వెంకటాచార్యులు,

పాల్గొన్న బహిరంగ సభలో మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం విశ్వకర్మల కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని చెప్పారు. గత ప్రభుత్వం విశ్వకర్మల కోసం బీసీల కోసం అనేక పథకాలను పెట్టిందని ఆయన వివరించారు. బీసీ వర్గాల నుంచి వచ్చిన తనను తొలి స్పీకర్ గా చేసి తెలంగాణ చరిత్రలో చెరిగిపోని స్థానాన్ని కల్పించారని ఆయన గుర్తు చేసుకున్నారు. తెలంగాణ తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో బీసీలు తమ వాటా తాము సాధించుకునే దాకా ఉద్యమించక తప్పదు అన్నారు. 42 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ విశ్వకర్మ జయంతి ఉత్సవాల యజ్ఞాలు వేలాది మందిని కదిలించే మహా కలయిక కేంద్రాలుగా మారాయి అన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వకర్మలు అత్యధిక స్థానాలను గెలుపొంది విశ్వకర్మ అస్తిత్వాన్ని ప్రతిష్టించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర, విశ్వకర్మ ఆత్మగౌరవ భావన ట్రస్ట్ చైర్మన్ లాల్కోట వెంకటాచారి, సెక్రటరీ సుందర్, ఉపాధ్యక్షులు మదన్మోహన్ గణేశా చారి కృష్ణమాచారి రవీంద్ర కృష్ణమాచారి,

పద్మశ్రీ అవార్డు గ్రహీత వేలు ఆనందాచారి, అన్నదానకర్త చొప్పదండి లక్ష్మీనారాయణ, పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేంద్ర, హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు. వేలాదిమంది విశ్వకర్మలు విశ్వకర్మయజ్ఞంలో పాలుపంచుకున్నారు

# అత్యుత్సాహం వద్దు

## ■ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** కాంగ్రెస్ పార్టీలోని పలువురు ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలోని కొందరు ఎమ్మెల్యేలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారన్నారు. జాగ్రత్తగా మెలగాలని వారికి సీఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు. ప్రతి ఎమ్మెల్యే సాయంత్రం 4.00 గంటల నుంచి 6.00 గంటల వరకు నియోజకవర్గ ప్రజలను కలిసేందుకు సమయం కేటాయించాలని పార్టీ ఎమ్మెల్యేలకు సూచించారు. బీసీ జనగణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్నారు. త్వరలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్డు ఆధారంగానే ఆ ఫ్యామిలీకి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పుకొట్టే విధంగా సన్నద్ధంగా ఉండాలని పార్టీ ఎమ్మెల్యేకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సీఎల్పీ సమావేశంలో పీసీసీ కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బి. మహేశ్ కుమార్ గౌడ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ప్రకాశ్ గౌడ్ తదితరులు సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. సీఎంగా, పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి కొనసాగుతు వస్తున్నారు. అలాంటి వేళ.. పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. ఆ క్రమంలో బీసీ వర్గానికి చెందిన బి. మహేశ్ కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా ఇటీవల పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. దాంతో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఆయన ఇటీవల బాధ్యతలు చేపట్టారు. అయితే కొత్త పీసీసీ అధ్యక్షుడి నియామకం అనంతరం సీఎల్పీ సమావేశం జరగడం చాలా కాలంగా ఓ అనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే. ఇక 2021లో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి కాంగ్రెస్ పార్టీని ఆయన ప్రజల్లోకి తీసుకు వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను సైతం ఆయన తన వాగ్దాటితో వివిధ సభల్లో ఎండగట్టారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి.. బీఆర్ఎస్‌ను ప్రతిపక్షానికి పరిమితం చేసిన విషయం విధితమే.



నవభూమి
తెలంగాణ
అనుబంధం
23 సెప్టెంబర్,2024 సోమవారం పేజీలు:7
www.epaper.navabhoomi.in




# కూకట్‌పల్లిలో హైడ్రా కూల్చివేతలు

**హైదరాబాద్-** భాగ్యనగరం హైదరాబాద్‌లో ఇవాళ (ఆదివారం) మరోసారి హైడ్రా కూల్చివేతలు మొదలయ్యాయి. కూకుట్‌పల్లి, అమీన్‌పూర్‌లలో మొత్తం 3 చోట్ల అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. అయితే తమకు కనీసం నోటీసులు ఇవ్వకుండా, ఇంట్లోని విలువైన వస్తువులను కూడా బయటకు తీసుకెళ్లనివ్వకుండా కూల్చివేస్తున్నారంటూ పేదలు రోదిస్తున్నారు. కూల్చివేతల వద్ద కన్నీరు మున్నీరవుతున్నారు. నల్ల చెరువు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిని హైడ్రా అధికారులు కూల్చివేయగా.. తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేస్తున్నారంటూ బాధితులు చెబుతున్నారు. కనీసం సామాన్లు కూడా తీసుకొనివ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.50 లక్షలు పెట్టి ఫుడ్ క్యాటరింగ్ స్టాల్‌ను కట్టుకున్నానంటూ ఓ బాధితుడు విలపించాడు. కూకట్‌పల్లి శాంతి నగర్‌లో బాధితుల రోదనలు మిన్నంటాయి. కాగా ఈ ప్రాంతంలో 20కి పైగా కమర్షియల్ షటర్లు నేలమట్టమయ్యాయి.

**పేదలపై కర్కశమంటూ విమర్శలు**

పేదల పట్ల హైడ్రా కర్కశంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్దలకు నోటీసులు ఇచ్చి టైం ఇస్తున్న హైడ్రా అధికారులు పేదల పట్ల మాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న తమకు కనీసం టైం ఇవ్వకుండా ఆస్తితో పాటు అందులో ఉన్న వస్తువులను సైతం నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మా నిర్మాణాలు కూల్చేముందు మమ్మల్ని చంపేయండి' అంటూ కొందరు బాధితులు ఏడవడం కనిపించింది. విలువైన సామాన్లు కూడా బయటకి తీసుకోకుండా.. ఏ మాత్రం సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు

**అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం. కూకట్‌పల్లి, అమీన్‌పూర్ ప్రాంతాల్లో కూల్చివేతలు**

ఇంకా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కూల్చివేతలపై హైడ్రా అధికారులు కీలక వ్యాఖ్యలు చేశారు. కూకట్‌పల్లి, అమీన్‌పూర్ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసినట్లు వెల్లడించారు. కూకట్‌పల్లి నల్ల చెరువులో క్యాటరింగ్ వ్యాపారాల షెడ్లను కూల్చివేసినట్లు తెలిపారు. నల్ల చెరువు వద్ద నాలుగు ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేట, పటేల్ గూడలో కూల్చివేసినట్లు చెప్పారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాల కోసం బిల్డర్ నిర్మించిన నిర్మాణాలను కూల్చివేశామని అన్నారు. కిష్టారెడ్డిపేటలో ఒక ఎకరా, పటేల్ గూడాలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈరోజు కూల్చివేతల ద్వారా 8 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని హైడ్రా అధికారులు ప్రకటించారు. పేదల పట్ల హైడ్రా కర్కశంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్దలకు నోటీసులు ఇచ్చి టైం ఇస్తున్న హైడ్రా అధికారులు పేదల పట్ల మాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న తమకు కనీసం టైం ఇవ్వకుండా ఆస్తితో పాటు అందులో ఉన్న వస్తువులను సైతం నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మా నిర్మాణాలు కూల్చేముందు మమ్మల్ని చంపేయండి' అంటూ కొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలువైన సామాన్లు కూడా బయటకు తీసుకోకుండా.. ఏ మాత్రం సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఆదర్శ కళానిలయం 28వ వార్షికోత్సవం సందర్భంగా భారత సేవా రత్న అవార్డు అందుకున్న డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 22 ( నవభూమి ):** భీమారం మండలం కాజిపల్లి వాసి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఈరోజు హైదరాబాద్ కోఠి తెలంగాణ సాంస్కృతి భవన్ లో ఆదర్శ కళానిలయం 28 వార్షికోత్సవం సందర్భంగా చైర్మన్ చీరాల ప్రకాష్ అధ్యక్షతన సేవారత్న అవార్డును తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కి ఐపీఎస్ మోహన్ రెడ్డి,సినీ నటుడు రాజేందర్,దైవ జ్ఞానశర్మ జబర్దస్త్ టీం అప్పారావు, వినోద్, నవీన్, గణేష్ రెడ్డి, మోహన్ ముఖ్య నాయకుల చేతుల మీదుగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అనేక సామాజిక సేవలు చేస్తూ గౌరవ డాక్టరేట్ రెండుసార్లు తీసుకున్న సందర్భంగా సేవా రత్న అవార్డును అందించడం జరిగిందని ఆదర్శ కళానిలయం చైర్మన్ చేరాల ప్రకాష్ అన్నారు.

## లాభాల వాటాను సవరించండి- హెచ్ఎమ్ఎస్



**(మందమర్రి 22 సెప్టెంబర్ నవభూమి)** లాభాల వాటాను సవరించాలని హెచ్ ఎమ్ ఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని స్థానిక హెచ్ఎమ్ఎస్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.వాస్తవ లాభాలు 4701 కోట్లరూపాయలని సింగరేణి సంస్థనే ప్రభుత్వం ఎదుట ప్రకటించినప్పటికినీ గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు మొత్తం లాభాలమీద లాభాలవాటా అందజేయాలని ప్రతిఘటించకపోవడం కార్మిక ద్రోహంగా హెచ్ ఎమ్ ఎస్ యూనియన్ భావిస్తోందని మండిపడ్డారు.మొత్తం లాభాలపై 33% అంటే 1551కోట్లు ఇవ్వాల్సిందని కానీ ఇవ్వలేదని గతంలో ఎప్పుడు జరుగలేదని అన్నారు. ఎన్నడూ లేనివిధంగా సగం డబ్బులు ప్రక్కనపెట్టి మిగతాసగంలో 33% ఇచ్చినా అది 16% మాత్రమే అవుతుందని అన్నారు.కేవలం 2420 కోట్లకు మాత్రమే 33% ఇవ్వడం సమంజసం కాదని,అందుకే లాభాల వాటాను సవరించి మొత్తం లాభాలపై 4701 కోట్లపై లాభాల వాటా 33%పంచాలని 1551 కోట్లను సింగరేణి కార్మికులకు లాభాల వాటాగా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా హెచ్ ఎమ్ ఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు జే.శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి,నాయకులు బోనాల శ్రీనివాస్,ఎర్ర శ్రీనివాసరెడ్డి,ముఖేష్,థామస్, సదానందం,రామస్వామి, పాల్గొన్నారు.

# మాలోత్ ఆలా ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

■ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యుడు, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు, కొరవి మండల కార్యదర్శి మాలోత్ ఆలా ఆశయ సాధనకై ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న అన్నారు. ఆలా సంతాప సభ పార్టీ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ సామ పాపయ్య అధ్యక్షతన కొరవి మండలం రాజోలు గ్రామ శివారు బాలు తండ గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ సంతాప సభకు ముఖ్యఅతిథిగా మండల వెంకన్న పాల్గొని ప్రసంగిస్తూ 10-9-2024న రాత్రి 11 గంటలకు తుది శ్వాస విడిచాడు. కామ్రేడ్ ఆలా మరణం తన కుటుంబానికే కాక విప్లవోద్యమానికి, ప్రజా ఉద్యమాలకు తీవ్రమైన లోటు కామ్రేడ్ అలా 40 సంవత్సరాలుగా విప్లవ పార్టీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ లో కొనసాగుతున్నాడు. ప్రజల కష్టాలు, కడగండ్లు పోయి దోపిడీ, పీడన లేని సమసమాజం రావాలంటే విప్లవ మార్గమే సరైనదని నమ్మాడు, దానికోసం తన తుది శ్వాస వరకు పోరాడాడు. ప్రభుత్వం నుండి అనేక ఆటంకాలు, నిర్బంధాలు, బెదిరింపులు చేసిన లెక్కచేయలేదు. విప్లవ పార్టీని వీడలేదు, రాజోలు ప్రాంతంలో గుర్తింపు పొందిన నాయకునిగా ఎదిగాడు, తమ స్వార్ధ ప్రయోజనాల కోసం పూటకో పార్టీ మార్చే ఈ రోజులలో ఆలా ప్రజల కష్ట, సుఖాలలో భాగం పంచుకోవటం సాహసంతో కూడుకున్న ది, విప్లవ పార్టీ నిర్మాణానికి కట్టుబడి నిస్వార్ధంగా పనిచేశాడు. పార్టీ ఆదేశాలు తూచ తప్పకుండా పాటించేవాడు. 2009 సంవత్సరంలో డోర్నకల్ నియోజకవర్గం నుండి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచాడు. పాలకవర్గ పార్టీలు వారి వైపు తిప్పు కోవడం కోసం పార్టీ మారితే నీకు పదవులు ఇస్తామని ఎన్ని ప్రలోబాల కు గురి చేసినప్పటికి వాటన్నిటిని తిరస్కరించాడు, వాటిని లెక్కచేయకుండా విప్లవ సిద్ధాంతాలను నమ్ముకున్నాడు. విప్లవ మార్గం లో కొనసాగాడు. తన మరణం వలన ఆ ప్రాంత ఉద్యమానికి సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి తీరని లోటు, ఆ ప్రాంత ప్రజలు పెద్ద దిక్కుని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు మాలోత్ ఆలా తను మరణించే నాటికి 60 సంవత్సరాల వయసు తనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆరు నెలల కాలంగా క్యాన్సర్ జబ్బు సోకడం వలన తీవ్ర అనారోగ్యంతో బాధపడ్డాడు. తనను బ్రతికించు కోవటానికి తీవ్రమైన ప్రయత్నాలు చేసినప్పటికీ ఆ ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. ఆలా కు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ జోహార్లు అర్పిస్తుంది. తను లేని లోటును పూడ్చ లేనిది. తన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. కామ్రేడ్ ఆలా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేస్తున్నాం. కామ్రేడ్ ఆలా ఆశయా సాధన కోసం పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు

పార్టీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జి సక్రు పార్టీ జిల్లా నాయకులు ఊడుగుల లింగన్న మాట్లాడుతూ ఆలా ఆశయ సాధన కోసం పోరాడడ మే ఆయన కిచ్చే నిజమైన నివాళుల ని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు యాకయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ పార్టీ డివిజన్ నాయకులు తెలబోయిన లక్ష్మయ్య వివిధ పార్టీల నాయకులు తోట లాలయ్య పోతుల రామ్మూర్తి నామ సైదులు వీరన్న శంకర్ కుటుంబ సభ్యులు సురేష్ నరేష్ గణేష్ తో పాటు యాకయ్య అనిత రజిత కల్పన మునిత సునీత అల్లి యాకాంబ్రం దేవబంగి బిక్షం రవి కోబాల్ బాలు నాయక్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆలా మారక విగ్రహాన్ని స్మారక విగ్రహాన్ని మండల వెంకన్న ఆవిష్కరించారు పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం జరిగిన సభకు ముందు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేయడం జరిగింది

# పెన్షన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి భూమి మార్పిడి

- ■ భర్త చనిపోవడంతో పెన్షన్ ఇప్పిస్తానని నమ్మబలికాడు
- ■ నాకున్న రెండెకరాల నుండి మరిది వాటాకు భూమి ఇవ్వాల్సి ఉంది
- ■ వితంతు పెన్షన్ ఇప్పిస్తానని తహసిల్దార్ కార్యాలయంలో వేలు ముద్రలు స్వీకరణ
- ■ అనుమానం వచ్చి వాకాబు చేయగా భూమి మార్పిడి చేసినట్లు తేలింది
- ■ బానోతు భద్రమ్మ పేరు నుండి గుగులోతు భద్రమ్మ పేరుపై మోసపూరిత మార్పిడి
- ■ మోసం చేశారంటూ కురవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- ■ అక్రమ రిజిస్ట్రేషన్ పై విచారణ చేయాలని బాధితురాలి ఫిర్యాదు





**కురవి సెప్టెంబర్ 22 నవభూమి:** భర్త చనిపోవడంతో వితంతు పెన్షన్ ఇప్పిస్తానని నమ్మబలికి ఆమె పేరు మీదున్న పట్టా భూమిని కాజేసిన ఘటన కురవి మండలంలో జరిగిన వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ ఘటన కలకలం రేపింది. బాధితురాలు బానోతు భద్రమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నేరడ గ్రామం కాకులబోడు తండా కు చెందిన బానోతు భద్రమ్మ రెండు సంవత్సరాల క్రితం తన భర్త చనిపోయాడని అదే తండాకు చెందిన తనకు రైతు బీమా పెన్షన్ ఇప్పిస్తానని కురవి తహసిల్దార్ కార్యాలయానికి తీసుకెళ్లి మాయ మాటలు చెప్పి అక్రమంగా వేలిముద్రలు తీసుకుని నిందితుడి భార్య పేరుపై ఒక ఎకరం 30 గుంటల భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు బాధితురాలు బానోతు భద్రమ్మ ఆరోపించారు. తన పేరున ఉన్న రెండు ఎకరాల భూమి నుండి తన మరిదికి సగం వాటా రావాల్సి ఉండగా తన భర్త చనిపోవడంతో వారసత్వంగా రెండు ఎకరాల భూమిని బానోతు భద్రమ్మ పేరిట సొంతంగా పట్టా కలిగి ఉంది. అయితే మీ మరిదికి ఇవ్వాల్సి ఉన్న భూమిని మీ మరిది కుమారుడు అరవింద్ పేరిట పట్టా చేస్తున్నానని నమ్మబలికాడని దీంతో వీరన్న భార్య గుగులోతు భద్రమ్మ ఇరువురు దంపతులు నన్ను మోసం చేసి ఒక ఎకరా 30 గుంటల భూమిని ఎక్కించుకున్నాడని ఈ విషయాన్ని కొద్ది రోజుల తర్వాత వాకాబు చేయగా అట్టి మోసం బయటపడిందని వెల్లడించారు. విషయం తెలుసుకుని బాధితురాలు భద్రమ్మ లబో.... దిబొ ...అంటూ తనను మోసం చేశారని తెలుసుకుంది. ఘటనపై వివరాలు సేకరించి కురవి పోలీస్ స్టేషన్ కి నిందితులపై ఆదివారం ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపింది. ఈ ఘటనపై విచారణ చేయాలని బానోతు భద్రమ్మ అధికారులను వేడుకుంది. అయితే ప్రభుత్వ పథకం ఇప్పిస్తానని మోసం చేసిన వీరన్న కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ ఘటన బయటపడడంతో రైతులు తమ భూములకు రక్షణ లేదని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి ధర్నా

**చొప్పదండి, సెప్టెంబర్ 22 (నవభూమి):** డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్నట్లు చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తికాకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారనీ అన్నారు. పూర్తి అయిన ఇండ్లు కేటాయించకుండా ఇబ్బంది పెట్టారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా పేదల పాలిట శాపంగా తయారైందని విమర్శించారు. లబ్ధిదారులకు ఇండ్లు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేస్తున్నట్లు వివరించారు.

## బిజెపి ధర్నా విజయవంతం చేయండి




**చొప్పదండి, సెప్టెంబర్ 22 (నవభూమి):** చొప్పదండి, ఆర్నకొండ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన బిజెపి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీటీసీ పోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు. చొప్పదండి పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపూర్తి చేయాలని అదే విధంగా ఆర్నకొండ లో నీరు , కరెంటు సౌకర్యం కల్పించి వాటిని లబ్దిదారులకు నివాసయోగ్యంగా చేయాలని విజ్ఞప్తి చేశారు

## హైదరాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్‌తో మోమిన్ పేట్ మండలాల్లో పర్యటించిన వడ్ల నందు



**వికారాబాద్ సెప్టెంబర్ 22 నవభూమి జిల్లా ప్రతినిధి-** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా, మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామంలో హైదరాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్తో బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి గారితో కలిసి మా శారదా హాస్పిటల్ వారి "ఉచిత వైద్య శిబిరం" మరియు "సభ్యత్వ నమోదు"కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందుఅనంతరం మర్పల్లి మండలం సిరిపురం గ్రామంలో పార్టి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, కేపీ రాజు, మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, మోమిన్ పేట్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మర్పల్లి మండల అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు ఆశిరెడ్డి, బీజేవైఎం ఆర్టిపి సభ్యుడు ఎల్ రఘునాథ్ రెడ్డి లక్ష్మణ్ మల్లేష్ యాదవ్, యువ నాయకులు శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం..!

- గ్రామాల్లో, తండాల్లో ఏరులై పారుతున్న బెల్ట్ షాపుల మద్యం
- ఎనీ టైం మద్యంతో చిత్తవుతున్న యువత బతుకులు
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాలు బేఖాతరేనా...?
- రాజాపూర్‌లో బెల్టు షాపులకు హెూల్సేల్ గా మద్యం విక్రయిస్తున్న వైన్స్ యజమానులు
- మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు



**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** మద్యం ప్రియుల జీవితాలతో చెలగాటం ఆడడం.. గ్రామాలలో, తండాలలో బెల్ట్ షాపుల విస్తరణకు ఆజ్యం పోసిన వైన్ షాపుల యజమానులు అంతా మా ఇష్టమే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు.
బెల్ట్ షాపుల పుణ్యాన మండలంలోని గ్రామాలలో, తాండలాల్లో మద్యం ఏరులై పారుతుంది. ఎనీ టైం మద్యం లభించడంతో తాగుడుకు అలవాటు పడిన వారు ముఖ్యంగా యువత తమ జీవితాలను చిద్రం చేసుకుంటున్నారు. బెల్ట్ షాపులు నిర్వాహకులకు అధికారుల అండదండలు, వైన్ షాపులు నిర్వాహకుల ఎంకరేజ్మెంట్తో బహిరంగంగానే మద్యాన్ని విక్రయిస్తూ తమ వ్యాపారాన్ని లాభసాటిగా మార్చుకుంటున్నారు. గత కొన్నేళ్లుగా మద్యం విక్రయిస్తున్నాం.. అంతా మా ఇష్టం.. అడగడానికి మీరెవరు అంటూ ఉల్టా దబయిస్తున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మహిళల కోసం గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపులు లేకుండా చేస్తానని చెప్పినప్పటికీ ఆయన ఆదేశాలు ఏ మాత్రం అమలు కావడం లేదు. మారుమూల తాండ గ్రామాల్లో సైతం ఏటీఎం కంటే దారుణంగా ఎనీ టైం మద్యం లభిస్తున్నాడంతో ప్రజలు ఆర్థికపరంగా, ఆరోగ్యపరంగా బలహీనులవుతున్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. మండల కేంద్రంలోని వైన్ షాపుల్లో హెూల్సేల్గా, బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తున్నారు. ఒక్క మద్యం బాటిల్ పై బ్రాండ్ ను బట్టి 5 రూపాయల నుంచి 20 రూపాయల వరకు ఎంఆర్పి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. వైన్ షాపులకు పర్మిషన్ ఉండగా, అందరూ సిండికేట్గా ఏర్పడి రెండు వైన్ షాపులలో రిటైల్ గా, రెండు వైన్ షాపులలో హెూల్సేల్ గా మద్యం విక్రయిస్తున్నారు. వైన్ షాపులు గ్రామాల్లోని బెల్ట్ షాపులకు హెూల్సేల్గా మద్యం విక్రయిస్తున్నారు. రాజాపూర్ మండల ప్రజలు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తమ మాట నిలబెట్టుకోవాలని, సంబంధిత అధికారులు వీటిపై తగు చర్యలు తీసుకోవాలని, మద్యం చిత్తుకు బలి అవుతున్న యువతను, అలాగే మద్యానికి బానిస అవుతున్న వారి బ్రతుకులు, సంసారాలను కాపాడాలని మహిళలు ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంచి సమాజ నిర్మాణంలో శిశుమందిరాల పాత్ర ఎంతో కీలకం

**రామకృష్ణాపూర్ 22 సెప్టెంబర్ నవభూమి:** మంచి సమాజ నిర్మాణంలో శిశు మందిరాల పాత్ర ఎంతో కీలక పాత్ర వహిస్తున్నాయని,ఆ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు మట్రాజు రఘునాథరావు అన్నారు.ఆదివారం పట్టణంలోని స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరం లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇదివరకు తెలుగు మాధ్యమంలో ప్రారంభమైన శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో నేడు ఆంగ్ల మాధ్యమంలో సైతం విద్యార్థులకు మంచి క్రమశిక్షణ నేర్పిస్తూ విద్యను అందిస్తున్నాయన్నారు. ఈ పాఠశాలలో 10వ తరగతి పూర్తయిన తర్వాత 22 సంవత్సరాల అనంతరం దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులతో పాటు వీరికి చదువు నేర్పిన పూర్వ ఆచార్యులు సైతం కలుసుకోవడంతో ఇక్కడ పండుగ వాతావరణం నెలకొంది.నాటి రోజులను, శిశు మందిరాల్లో నేర్పిన విలువలను నెమరేసుకుంటూ తమకు విద్యను బోధించిన గురువులను సన్మానించారు.పూర్వ విద్యార్థులందరూ తమ గత అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మంచిర్యాల సంభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ పూదరి సత్యనారాయణ, పూర్వ ఆచార్యులు రాజు, రమాదేవి, సురేందర్,గోగు సురేష్ కుమార్, రవి, శ్రీరామ్ నర్సయ్య, రాజన్న, రాజమణి, వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏచూరి ఆశయ సాధనకై నేటి యువత కృషి చేయాలి

- అట్టహాసంగా తెల్దారుపల్లి శాఖ మహాసభ



**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 22:** సీపీఎం ఆల్ ఇండియా కార్యదర్శి, అజాతశత్రువు సీతారాం ఏచూరి ఆశయ సాధన కొరకు నేటి యువత కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ మహాసభ ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు భూక్య హర్యానాయక్ ఎర్రజెండా ఎగరవేశారు. అనంతరం మడిపల్లి వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సభలో బండి రమేష్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మతం పేరుతో పక్కదారి పట్టించేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను కార్యకర్తలకు



వివరించారు. మతతత్వ పార్టీలను వ్యతిరేకించాలని కులం, మతం పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తూ ప్రజలను విడదీస్తున్న వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు. శాఖ కార్యదర్శులుగా మల్లెబోయిన రాజశేఖర్, మడిపల్లి వెంకన్న, సహాయ కార్యదర్శులుగా వెన్ను రమేష్, మర్రి వాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, సీపీఎం సీనియర్ నాయకులు సిద్ధినేని కోటయ్య, నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు, యల్లంపల్లి నాగయ్య, రంజాన్ పాషా, పెండ్యాల సుమతి, పగిడిపల్లి ఉపేందర్, జక్కంపూడి కృష్ణ, చాట్ల రాము, గజ్జి పట్టాభి, సిరికొండ నగేష్, కొప్పుల సీతయ్య, బాణోత్ శ్రీనివాస్, గొడ్డేటి రాజేశ్వరి, బోళ్ల ఉష, లక్ష్మి, దోనోజు పాపా చారి, యర్రా నర్సింహా రావు, జలగం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల జోరు... బిల్లులతో పరేషాన్

**జన్నారం, నవభూమి :-** మండల కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రుల వలన రోగులు ప్రైవేట్ ఆస్పత్రిలో వారు వేసే బిల్లుల వలన ఆందోళన చెందుతున్నారు. గత 30 సంవత్సరాలుగా మండల కేంద్రంలో రెండు మూడు హాస్పిటల్ ఆస్పత్రిలో మాత్రమే ఉండేవి. దినదినాభివృద్ధి చెందుతూ ప్రైవేట్ ఆస్పత్రులు సైతం వెలుస్తున్నాయి. ఎవరు అసలు డాక్టర్ ఎవరు నకిలీ డాక్టర్లు తెలియని పరిస్థితి నెలకొంది. అయితే మధ్యతరగతికి పేషెంట్లకు అందని విధంగా ప్రైవేట్ ఆస్పత్రిలో బిల్లులు జోరుగా పెంచుతున్నారు. మామూలు జ్వరానికి టైఫాయిడ్,మలేరియా వాటికి వేలాది రూపాయలు గుంజుతున్నారని రోగులు వాపోతున్నారు. సరైన వైద్యం అందక పాత ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లడంతో అతి తక్కువ ఫీజుతో రెండు రోజుల్లో వైద్యం తగ్గిందని కొందరు రోగులు అంటున్నారు. కొందరు అమాయకమైన పేషెంట్ లని ఆసరాగా చేసుకుని టెస్టుల పేరుతో అధికంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. డబ్బులు అధికంగా వాసులు చేసే ప్రైవేట్ ఆస్పత్రులపై నకిలి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## గణనాథుని వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించిన వ్యాపారవేత్త కౌడ శ్రీనివాస్ గుప్తా



**కౌడిపల్లి (నవభూమి):-** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన గణనాధుని వద్దా భక్తిశ్రద్ధలతో గణనాధునికి పూజ కార్యక్రమాలు నిర్వహించిన ప్రముఖ వ్యాపారవేత్త గౌడ శ్రీనివాస్ గుప్తా సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళ ప్రతి ఒక్కరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా పడి పాడి పంటలు బాగా పండాలని భగవంతుని ప్రార్థించినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ గణపతి సభ్యులు తోపాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బీరవల్లి బ్రదర్స్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేత

**కల్లూరు, నవభూమి, సెప్టెంబర్ 22:** మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన తాళ్ల భూషణం భార్య తిరుపతమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యముతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన పారిశ్రామికవేత బీరవల్లి శ్రీనివాసరావు, ఆయన సోదరుడు, కల్లూరు మండల మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు భూషణం ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దశ దిశ కర్మ కార్యక్రమానికి రూ.10 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బీరవల్లి బ్రదర్స్ మాట్లాడుతూ గతంలో చాలా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయటం జరిగిందని, ఇంకా గ్రామంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మాకు చేతనైన సహాయం చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా వీరవల్లి సోదరులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్ల టివిల్, బీరవల్లి కృష్ణ, వాడపల్లి లాలు, తాళ్ల చిన్న రామకోటి, బీరవల్లి మోహన్ రావు, బీరవల్లి నరసింహారావు, బీరవల్లి బాబు, తాళ్ల నారాయణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### వాణిజ్య పన్నుల శాఖ ముద్రణ కార్యాలయ

## పూర్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**వికారాబాద్ సెప్టెంబర్ 22 నవభూమి జిల్లా ప్రతినిధి-** వాణిజ్య పన్నుల శాఖ ముద్రణ కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం వికారాబాద్ పట్టణంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం వికారాబాద్ లోని వాణిజ్య పన్నుల శాఖ ముద్రణాలయంలో పనిచేసిన అనంతరం వారిని, రాష్ట్ర వ్యాప్తంగా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాలలో బదిలీ చేశారని వారు గుర్తు చేశారు. 30 సంవత్సరాల క్రితం తాము వికారాబాద్ లోని వాణిజ్య పన్నుల ముద్రణాలయ కార్యాలయంలో ఉద్యోగంలో చేరామని, ఇక్కడి వాతావరణంలో ఎంతో ప్రశాంతంగా మరియు ఉల్లాసంగా ఉద్యోగం చేసేవారమని, తమతో పాటు పనిచేసిన దాదాపు 30 మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, వారికి ప్రత్యేకంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. గత 30 సంవత్సరాల క్రితం అప్పటి కార్మిక మంత్రి పి. ఇంద్రారెడ్డి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ఏ. చంద్రశేఖర్ హయాంలో ప్రారంభించిన వాణిజ్య పన్నుల శాఖ ముద్రణ కార్యాలయం మూసివేసారని, ఉద్యోగులను అదే శాఖలోని కార్యాలయాలకు రాష్ట్ర వ్యాప్తంగా బదిలీ చేశారన్నారు. 26 వసంతాల తర్వాత దాదాపు 70 మంది ఉద్యోగులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం అందరికీ ఆనందదాయకమన్నారు. ప్రతి



ఉద్యోగి ఒక్కరిని ఒకరు కలిసి అలింగణం చేసుకొని అప్పటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, రవీందర్ రెడ్డి, అశోక్, శివ నారాయణ, రవీందర్ రావు, నరసింహ రెడ్డి, శ్రీధర్, సుధీర్ బాబు, సాంబశివ రావు, కృష్ణయ్య, ఫ్రాన్సిస్, తిరుమల రావు, సాంబశివరావు, లాల్ మొహమ్మద్, తాజ్ మోహిణుద్దీన్, ప్రభుదాస్, నారాయణ, యాదయ్య, సులోచన, మనోహర భాయ్, సక్కుబాయి, సావిత్రి, గీత, పుష్ప, రత్న తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని జన్మదినం సందర్భంగా

## మేకవనంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

■ మా శారదా హాస్పిటల్ సిబ్బందితో గ్రామస్తులకు వైద్య సేవలు








**వికారాబాద్ సెప్టెంబర్ 22 నవభూమి జిల్లా ప్రతినిధి-** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని "సేవా మహా యజ్ఞం" కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో మా శారద హాస్పిటల్ ఎన్నెపల్లి వికారాబాద్ వారి సహకారంతో మోమిన్ పేట్ మండలంలోని మేక వనంపల్లి గ్రామంలోని ఆదివారం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, కాళ్ల నొప్పులు, కడుపునొప్పి, దగ్గు, గ్యాస్ ప్రాబ్లమ్స్, వామథింగ్స్ మరియు ఇతర సమస్యలకి ఉచితంగా చూడడం జరిగింది, మరియు సెలెన్స్ పెట్టడం జరిగింది మరియు మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. 50 మందికి పైగా రక్త పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి హైదరాబాద్ మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రాథోడ్ వికారాబాద్ జిల్లా ప్రెసిడెంట్ కోకట్ మాధవ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజు బిజెపి సీనియర్ నాయకుడు కె.పి రాజు వికారాబాద్ జిల్లా బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డిమోమిన్ పేట మండల లక్ష్మారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ వెల్చాల్ రమేష్ మండల యువమోర్చా అధ్యక్షులు ఆశిరెడ్డి గారు, నితీష్ రెడ్డి , కే శ్రీనివాస్ మహేష్ కిరణ్ ప్రవీణ్ సాయి కృష్ణ సంతోష్ రెడ్డి బీజేవైఎం ఆర్టిఏ సభ్యుడు రఘునాథ్ రెడ్డి అభిలాష్ అజయ్ గౌడ్ మహేష్ గౌడ్ రాజు యాదవ్ , మోహన్ సంతోష్ గారు,కే శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఆలానాయక్ చిత్రపటానికి నివాళి అర్పించిన జర్నలిస్టులు

**కురవి సెప్టెంబర్ 22 నవభూమి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని రాజోలు గ్రామ చివారు బాలుతండాకు చెందిన సిసిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కామ్రేడ్ మాలోతు ఆలా నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ సహాదేవ్ బేతమల్ల, టియుడబ్ల్యూజె (ఐజెయు) కురవి, సీరోలు మండలాల ప్రధాన కార్యదర్శిలు ప్రమోద్ నాయక్, మడ్డి వీరన్న గౌడ్, చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జర్రిపోతుల మహేష్ గౌడ్, రాజోలు గ్రామ మాజీ సర్పంచ్ రామారావు తదితరులు ఉన్నారు.



# సిపిఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ వజీర్ బేగ్ మృతికి సిపిఎం సంతాపం



**సంగారెడ్డి బ్యూరో నవభూమి :** సంగారెడ్డి పట్టణానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు వజీర్ బెగ్ అనారోగ్యంతో చనిపోయారు.. వారి మృతికి సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదివారం సిపిఎం జిల్లా నేతలు.. సంగారెడ్డి మార్క్స్ నగర్ లోని వారి ఇంటి వద్ద వారి పార్థీవ దేహం పై పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు మాట్లాడుతూ వజీర్ బేగ్ మృతి వామపక్ష ఉద్యమంకు తీరని లోటని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్, కెవిపిస్ జిల్లా కార్యదర్శి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్.. సిపిఐ జిల్లా కార్యదర్శి జలలోద్దిన్ ,సిపిఐ నాయకులు మైబూబ్, ,రైహీమాన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు .

# నేడు ప్రజావాణి

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## తహసీల్దార్ గఫార్ మియా



**నర్సాపూర్ నవభూమి::** కొల్చారం మండలంలోని రైతుల సమస్యలను పరిష్కరించ డానికే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అని తహసిల్దార్ గపార్ మియా అన్నారు. తహసిల్దార్ గపార్ మియా మీడియాతో మాట్లాడుతూ.. కొల్చారం లోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని భూసమస్యల పరిష్కారానికై సంబంధిత పత్రములతో తహసిల్దార్ కార్యాలయములో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమమునందు. సమర్పిస్తే తమ భూ సమస్యల కోసం కలెక్టరేట్ కార్యాలయము వరకు వెళ్ళవలసిన అవసరం లేకుండానే స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోని తమ సమస్యలు పరిష్కారం అవుతాయని వారు తెలిపారు.

# మండల ప్రజలందరి ప్రశంసలు పొందుతున్న ఎస్సై కిన్నెర రాజశేఖర్

## ఎస్పీ రోహిత్ రాజ్ చేతులమీదుగా క్యాష్ రివార్డ్ ప్రశంసా పత్రం

**ములకలపల్లి సెప్టెంబర్ 22 నవభూమి:** ములకలపల్లి మండల స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ ప్రజలందరి ప్రశంసలు పొందుతూ మండల ప్రజల మనసును గెలుచుకున్నారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలో జరిగిన క్రైమ్ మీటింగ్ లో ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా క్యాష్ రివార్డ్ తోపాటు ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఎస్సై కిన్నెర రాజశేఖర్ కు వచ్చిన క్యాష్ రివార్డు పదివేల రూపాయలు కాగా తన సొంత నగదు ఇరవై వేల రూపాయలు కలుపుకొని ఇటీవల ములకలపల్లి మండలంలో సీతారాంపురం పంచాయతీలో ముర్రేడు వాగు బ్రిడ్జి వద్ద స్కూల్ పిల్లల ఆటో ను వేగంగా వచ్చి వ్యాన్ ఢీకొనడంతో ఆ రోడ్డు ప్రమాదంలో వికె రామవరం గ్రామానికి చెందిన రచ్చ ఉపేందర్, కుమారుడు ఈశ్వర్ మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి ఐదు వెయిలు రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. వీకే రామవరం మాజీ సర్పంచ్ కుంజా భాస్కర్ కుమారుడు మోక్షిత్ రాజ్ గాయపడగా వారి నివాసానికి వెళ్లి ఐదు వేల అందజేయడం జరిగింది.

## మండల కేంద్రంలో పలు కుటుంబాలను పరామర్శించి

# ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి
- అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకుడు సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం





**వీపనగండ్ల సెప్టెంబర్ 23 నవభూమి–** వీపనగండ్ల మండల సంగినేనిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు.సుదర్శన్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి గుండె ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే. బీరం హర్షవర్ధన్ రెడ్డి సగినేనిపల్లి గ్రామంలో సుదర్శన్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ మండల నాయకులతో కలిసి పరామర్శించారు. అలాగే కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని మనోధైర్యం కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాటమోని సత్యనారాయణ గౌడ్, వీపనగండ్ల మండల మాజీ ఎంపీపీ కమలేశ్వరరావు, మాజీ ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ చాపల సాయిబాబు, సంగినేనిపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేణు మాధవరెడ్డి, కల్వరాల్ల గ్రామ అధ్యక్షుడు ఎండి సర్దార్, దయాకర్ రెడ్డి, ఎత్తం బాలస్వామి, మౌలాలి, జొల్లు నారాయణ, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగి బాలకృష్ణ పార్థివ దేహానికి మండల బిఆర్ఎస్

# నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళి

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**వీపనగండ్ల సెప్టెంబర్ 23 నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దయ్యపు(41) బాలకృష్ణ ఆకస్మికంగా చనిపోయారు. మృతునికి భార్య శిల్ప, చిన్న వయసు గల ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం బాలకృష్ణ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం మృతుని భార్యకు అందజేశారు. అలాగే అంతిమయాత్రలో ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు బాల్య మిత్రులు కళాకారులు డప్పు స్వామి మీసాల రాము, డప్పు నరసింహ, పాం నాగులు, కురుమయ్య, వివిధ కళాకారుల తమ పాటల ద్వారా మృతి చెందిన బాలకృష్ణను స్మరించుకునే పాటల ద్వారా సాగుతూ ముందుకు వెళ్లారు. పార్టీలకతీతంగా మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కమలేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ యువ నాయకుడు ముంత శివ, చాపల సాయిబాబు, మౌలాభి రజాక్, రజాక్ మరియు తదితరులు పాల్గొన్నారు.









# అర్బన్ స్కూల్‌ను సందర్శించిన నోడల్ అధికారి

**కొత్తగూడెం సెప్టెంబర్ 22 నవభూమి జిల్లా బ్యూరో:** పాత కొత్తగూడెంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక పథకంలో భాగంగా నిర్వహించబడుతున్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆదివారం కొత్తగూడెం నోడల్ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ సందర్శించారు. ఈ ప్రత్యేక పాఠశాలలో అనాధలు, బడి మానేసిన విద్యార్థులు, వీధి బాలురు ఇతరాత్ర కారణాల వలన చదువు లేని వారు చదువుతుంటారు. రెసిడెన్షియల్ విధానంలో పాఠశాల నిర్వహించబడుతోంది. ఇటీవలే జిల్లా కలెక్టర్ ఈ పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పాఠశాల నిర్వహణను దయాల్ పరిశీలిస్తున్నారు. ఆదివారం పాఠశాల నిర్వహణ మెను, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో సహా భోజనం చేసి రుచి చూసి వంటవారికి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తాను దత్తత తీసుకున్న విద్యార్థులకు, ఆయా అవసరాలు ఉన్న విద్యార్థులకు, సబ్బులు పెన్సిల్లు, బ్యాగులు, దుస్తులు, రబ్బర్లు అందజేశారు. అందరికీ మిఠాయిలు పంచుతూ శ్రద్ధగా చదువుకోవాలని పలు సూచనలు చేశారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**నర్సాపూర్ నవభూమి:** ప్రమాద వశాత్తు బైక్ డివైడర్ రేలింగ్ కు గుద్దుకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన కొల్చారం శివారులోని లోతు వాగు ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కౌడిపల్లి మండలం కొట్టాల గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సాయికుమార్ (24) మెదక్ రుక్మిణి జిరాక్స్ సెంటర్లో డిటిపి ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు.కాగా నిత్యం లాగా పని ముగించుకొని మేనమామ ఇంటికి నర్సాపూర్ మండలం తుజాల్ పూర్ గ్రామానికి బైక్ పై మెదక్ నుండి వెళ్తున్న క్రమంలో మండల కేంద్రం కొల్చారం గ్రామ శివారు లోతువాగు మూల మలుపు ప్రాంతంలో ప్రమాద వషాత్తు బైక్ అదుపు తప్పి రోడ్ డివైడర్ రెలింగుకు డికోట్టింది. దింతో తీవ్ర గాయలైన సాయికుమార్ ను 108 అంబులెన్సు లో చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రి కీ తరలించగా చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు.మృతునికి గత 5 నెలల క్రితం వివాహం జరిగింది. భార్య ప్రణిత ఉన్నారు. మేనమామ చాకలి నర్సిములు పిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్, దయ్యపు బాలకృష్ణ కుటుంబానికి 10.000, రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన ఉమ్మడి మండలాల ఎఫ్‌ఏలు



**వీపనగండ్ల సెప్టెంబర్ 23 నవభూమి–** చిన్నంబావి మండలం, ఉమ్మడి వీపనగండ్ల గ్రామానికి చెందిన దయ్యపు, బాలకృష్ణ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన బాలకృష్ణ కుటుంబ సభ్యులకు చిన్నంబావి మండల ఫీల్డ్ అసిస్టెంట్ మరియు సీనియర్ మెట్లు ఆ కుటుంబానికి రూ. 10,000/– రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ కత్తి కురుమూర్తి దయ్యపు,బాలకృష్ణ గారి భౌతికాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ కత్తి కురుమూర్తి మాట్లాడుతూ,,, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, ఫీల్డ్ అసిస్టెంట్లు సీరియల్ మేటి తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

**కారేపల్లి ,నవభూమి, సెప్టెంబర్22:** ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలు చరణ్యమని సీపీఐ(ఐ)జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు మండల కార్యదర్శి కే నరేంద్ర లు ఉన్నారు. ఆదివారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి 1,2 సిపిఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలు జరిగాయి. ఈ మహాసభలలో నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టని బూర్జువా పార్టీలు అధికారం కోసం ప్రజల మధ్య విభజన సృష్టిస్తాయని విమర్శించారు. ప్రజల అప్రమత్తంగా ఉండి ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసే వారికి మద్దతు పలకాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలంతో తగిన మూల్యం చెల్లించుకుందని, అదే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం నడవ వద్దని హితవు పలికారు. సింగరేణి ప్రభావిత గ్రామాలైన ఉసిరికాయలపల్లి భాగ్యనగర్ తండా పోలంపల్లి లకు నిరంతరం మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి పనులను సింగరేణి కాలరీస్ సంస్థ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## వాణిజ్య పన్నుల శాఖ ముద్రణ కార్యాలయ పూర్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం





**వికారాబాద్ సెప్టెంబర్ 22 నవభూమి జిల్లా ప్రతినిధి–** వాణిజ్య పన్నుల శాఖ ముద్రణ కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం వికారాబాద్ పట్టణంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం వికారాబాద్ లోని వాణిజ్య పన్నుల శాఖ ముద్రణాలయంలో పనిచేసిన అనంతరం వారిని, రాష్ట్ర వ్యాప్తంగా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాలలో బదిలీ చేశారని వారు గుర్తు చేశారు. 30 సంవత్సరాల క్రితం తాము వికారాబాద్ లోని వాణిజ్య పన్నుల ముద్రణాలయ కార్యాలయంలో ఉద్యోగంలో చేరామని, ఇక్కడి వాతావరణంలో ఎంతో ప్రశాంతంగా మరియు ఉల్లాసంగా ఉద్యోగం చేసేవారమని, తమతో పాటు పనిచేసిన దాదాపు 30 మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, వారికి ప్రత్యేకంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. గత 30 సంవత్సరాల క్రితం అప్పటి కార్మిక మంత్రి పి. ఇంద్రారెడ్డి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ఏ. చంద్రశేఖర్ హయాంలో ప్రారంభించిన వాణిజ్య పన్నుల శాఖ ముద్రణ కార్యాలయం మూసివేసారని, ఉద్యోగులను అదే శాఖలోని కార్యాలయాలకు రాష్ట్ర వ్యాప్తంగా బదిలీ చేశారన్నారు. 26 వసంతాల తర్వాత దాదాపు 70 మంది ఉద్యోగులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం అందరికీ ఆనందదాయకమన్నారు. ప్రతి ఉద్యోగి ఒక్కరిని ఒకరు కలిసి అలింగణం చేసుకొని అప్పటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, రవీందర్ రెడ్డి, అశోక్, శివ నారాయణ, రవీందర్ రావు, నరసింహ రెడ్డి, శ్రీధర్, సుధీర్ బాబు, సాంబశివ రావు, కృష్ణయ్య, ఫ్రాన్సిస్, తిరుమల రావు, సాంబశివరావు, లాల్ మొహమ్మద్, తాజ్ మోహిణుద్దీన్, ప్రభుదాస్, నారాయణ, యాదయ్య, సులోచన, మనోహర భాయ్, సక్కుబాయి, సావిత్రి, గీత, పుష్ప, రత్న తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాధుని నిమజ్జన వేడుకలు



**కౌడిపల్లి (నవభూమి):–** మండలం లోని శ్రీ హరిద్ర గణేష్ యూత్ న్యూ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి గణేష్ నిమజ్జనం ఎంతో భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కౌడిపల్లి మండల్ మెడికల్ యూనియన్ అధ్యక్షులు ఎం సందీప్ కుమార్ పాల్గొని లడ్డు వేలంపాటలో 20001 రూపాయిల తో గణనాథుని లడ్డును కైవసం చేసుకోగా మరో లడ్డును వడ్డే అంజయ్య 18, 001కి దక్కించుకోగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజనాథుని ఆశీర్వాదంతో పాడిపంటలు బాగా పండి గ్రామాలన్నీ సిరిసంపదలతో ఉండాలని అందరూ బాగుండాలని భగవంతుని కోరడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువ నాయకులు పోల నవీన్, కాంగ్రెస్ యువ నాయకులు శ్రీకాంత్ తోపాటు శ్రీ హరిద్ర గణేష్ యూత్ గణేష్ సభ్యులు తదితరులు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బిజెపి పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి

■ మండల పార్టీ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి







**మర్పల్లి: నవభూమి :** బిజెపి పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తల నుంచి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని మర్పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు మర్పల్లి మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో బిజెపి పార్టీ నాయకుల కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలో చేరిన వాళ్లు ప్రతి ఒక్కరు సభ్యత్వం నమోదు చేసుకుంటే భారత జనతా పార్టీ వారి కుటుంబాలకు అండగా ఉండడమే కాకుండా మరెన్నో మేలు పొందే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు భారత జనతా పార్టీలో కార్యకర్తలకు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించేందుకు కసరత్తు చేస్తున్నట్లు అన్నారు అంతేకాక కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కే మాధవరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు సీనియర్ నాయకులు కే పి రాజు జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మణ్ శ్రీధర్ రెడ్డి రాజేష్ బీజేవైఎం అధ్యక్షుడు సిహెచ్ మధుకర్ దళిత మోర్చ అధ్యక్షుడు గణేష్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రవీందర్ రెడ్డి దామసాపూర్ మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి శాంతి కుమార్ యాదవ్ మాజీ ఎంపిటిసి బలవంత్ రెడ్డి జిల్లా ఓబీసీ మూర్చ కార్యదర్శి నాగయ్య యాదయ్య మహిపాల్ రెడ్డి అశోక్ ప్రవీణ్ జైపాల్ సాయి రవి గౌడ్ వీరేశం లక్ష్మారెడ్డి నారాయణరెడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నట్లు వివరించారు

# విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపేలా చూడాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్



**పాల్వంచ సెప్టెంబర్ 22 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదివారం పాల్వంచ పట్టణం శ్రీనివాస కాలనీలోని మినీ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను తిలకించి విద్యార్థుల ను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా ప్రతిభ కనబరచాలన్నారు. ఆ దిశగా విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నేటితరం విద్యార్థులు సెల్ఫోన్లు, యూట్యూబ్లో నిమగ్నమై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలా కాకుండా ఆసక్తితో చదువుతూనే, అటు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటే వారిలో మానసిక వికాసంతో పాటు దేహదారుఢ్యం వికసిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా భవిష్యత్తు యువతరం ఆరోగ్యవంతంగా, ఉత్సాహంగా తమ లక్ష్యంలో రాణించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ పరంధామ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, అన్నం వెంకటేశ్వర్లు, విజయబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీఏ రెండో దఫా ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**ఖమ్మం, నవభూమి, సెప్టెంబర్ 22 :** నగరంలోని కాకతీయ యూనివర్సిటి పీజీ కళాశాలలో మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్ మెంట్ (ఎంబిఏ) కోర్సులో రెండో దఫా ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు వెబ్ ఆప్షన్స్ లో తమ కళాశాల కోడ్ (కే యూ కే హెచ్ ఎస్ ఎఫ్)ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని ప్రవేశాలు పొందాలన్నారు. వివరాలకు 9912263863, 9440652571 నెంబర్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## అంతర్జాతీయ కుమార్తెల దినోత్సవం సందర్భంగా, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు




**కొత్తగూడెం సెప్టెంబర్ 22 నవభూమి ప్రతినిధి:** ఆడపిల్ల పుట్టడమే అరిష్టం గా భావించే కాలమది. ఆడపిల్ల పుట్టిందని తెలియగానే సజీవ సమాధి చేసే వారు. ఆడదంటే ఆట బొమ్మగా విలాస వస్తువుగా, భావించే కాలం.

అలాంటి కాలం లో జన్మించాడు ఒక మహానీయుడు. ఆయనే అంతిమ దైవ సందేశహరుడు ప్రవక్త ముహమ్మద్ (స). ఆడపిల్ల అరిష్టం కాదు. శాశ్వత స్వర్గానికి చిహ్నం. ఇద్దరు లేక ముగ్గురు అమ్మాయిలను, పెంచి పోషించే వారికి మరణానంతరం శాశ్వత స్వర్గం లభిస్తుంది అని చెప్పి 1450 సంవత్సరాలకు పూర్వమే బ్రూణహత్యలు అరికట్టాడు ఆయన. తల్లి పాదాల చెంత స్వర్గం ఉంది. మీ ఆయువు , ఆరోగ్య, ఐశ్వర్యాల వృద్ధి తల్లి దీవెనలో ఉన్నాయి. మీలో ఎవరైతే మీ భార్యల పట్ల మంచివారో వారే అందరి కన్నా ఉత్తములు. స్త్రీ పురుషులు ఇద్దరు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలి అని చెప్పి ఆనాడే స్త్రీ విద్యకు అంకురార్పణ చేశారు. ఆనాడే స్త్రీలకు ఆస్తిలో వాటా కల్పించి స్త్రీలకు సమాజంలో ఆర్థికంగా సముచిత స్థానం కల్పించారు. 25 సంవత్సరాల నిండు యవ్వనం లో 40 సంవత్సరాల వితంతువును వివాహం చేసుకుని, వితంతువు వివాహానికి ఆచరణాత్మకంగా బీజం వేసింది ఆయనే. జమాఅత్ ఏ ఇస్లామీ హింద్ రుద్రంపూర్, రామవరం శాఖ.

# మార్పు దిశగా మత్స్యకారులు ఎదగాలి

- మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా ముదిరాజ్, షాద్‌నగర్ నియోజకవర్గం కన్వీనర్ మంగ వెంకటేష్
- మత్స్యకారుల రాష్ట్ర సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ
- సెప్టెంబర్ 25న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు : జయప్రదం చేయాలని పిలుపు







**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** మంచి మార్పు దిశగా మత్స్య కార్మికులు ఎదగాలని, అందుకోసం తమ హక్కుల కోసం, తమ ఉనికి సమస్యలు సాధన కోసం ప్రతినిత్యం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా ముదిరాజ్, షాద్‌నగర్ నియోజకవర్గం కన్వీనర్ మంగ వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పేర్కొన్నారు. చెరువులు, కుంటలు, కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడాలి, మత్స్య వృత్తి రక్షణ, ఉపాది, జీవిత భద్రత కల్పించాలని, సెప్టెంబర్ 25న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు ఇబ్రహీంపట్నం టౌన్ లోని ఎన్ ఆర్ గార్డెన్ లో జరుగుతున్న సందర్భంగా గోడ పత్రికను ఆదివారం షాద్‌నగర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా ముదిరాజ్, సంఘం షాద్‌నగర్ నియోజకవర్గం కన్వీనర్ మంగ వెంకటేష్ ముదిరాజ్ సంఘం నాయకులు అంచ రాములు ముదిరాజ్, పైలయ ముదిరాజ్ సంఘం కో కన్వీనర్ భూపాల్, ముదిరాజ్ షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ మరియు మండలం ముదిరాజ్ అధ్యక్షులు కుడుముల బాల్ రాజు, మత్స్య సోసైటి అధ్యక్షులు తోట్ల రాఘవేందర్, మత్స్యకార నాయకులతో కలిసి ఆవిష్కరణ చేసారు. అనంతరం మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ.. మత్స్యకారుల రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్లారెడ్డి రంగారెడ్డి వాకిటి శ్రీహరి ముదిరాజ్, మక్తల్, శాసనసభ్యులు, ముఠా గోపాల్, ముషిరాబాద్ శాసనసభ్యులు, మత్స్య శాఖ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ముదిరాజ్, సొసైటీ కో ఆపరేటివ్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మత్స్య కార సంఘాల జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నేటికీ మత్స్య వృత్తిపై ఆధారపడి సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 5500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4 లక్షల 90 వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకుని 10 సంవత్సరాలు పూర్తి అయిన మత్స్యకారుల జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదని, తెలంగాణలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా భూ దందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు కుంటలు జల వనరులు నదీ పరివాహక ప్రాంతాల భూములను కబ్జాలు చేస్తున్నారన్నారు. సంఘం గత 20 సంవత్సరాల నుండి చెరువులు కుంటల కబ్జాలపై అనేక పోరాటాలు చేసిందని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా సంస్థ ఎర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దానిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపచేయాలని, మరోవైపు పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పట్టణాల నుండి వస్తున్న రసాయనిక డ్రైనేజీ నీరు మొత్తం చెరువులు కుంటల్లో కలువడం వల్ల మత్స్య సంపద మొత్తం అంతరించిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలవనరులు చెరువులు, కుంటలు నదీ పరివాహక ప్రాంతాల భూములను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి ఎఫ్ టి ఎల్ హద్దురాళ్లు నాటి ఫెన్సింగ్ వేయాలన్నారు. జలవనరులను కబ్జాలు, కాలుష్యం నుండి మత్స్య వృత్తి రక్షణ, ఉపాది, జీవిత భద్రత కల్పించాలని, ప్రతీ మత్స్య సోసైటికి 10 లక్షల రూ ఆర్థిక సహాయం చేయాలని, మత్స్య సోసైటికి 20 లక్షల రూ, కమ్యూనిటీ హాలో నిర్మించాలని తదితర సమస్యలపై సెప్టెంబర్ 25న పోరాటాల పురిటిగడ్డ ఇబ్రహీంపట్నంలో ఎన్ ఆర్ గార్డెన్ లో జరిగే మత్స్యకారుల రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు మన వృత్తి పనిముట్లు వలలు, తెప్పలు, వల పందిరిలతో ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్ నుండి ఎన్ ఆర్ గార్డెన్ వరకు జరిగే మత్స్యకారుల ర్యాలీలో ప్రతి మత్స్యకార సోదరి సోదారులు హాలో మత్స్యకార చలో ఇబ్రహీంపట్నం అనే నినాదంతో అధిక సంఖ్యలో తరలివచ్చి మత్స్యకారులు ఐక్యత చాటలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ముదిరాజ్ యుత్ అధ్యక్షులు శ్రీధర్ వర్మ, యూత్ ఉపాధ్యక్షులు మంగ అశోక్, యువత కార్యవర్గం గుడాల గిరిబాబు ముదిరాజ్ అజయ్, మంగ మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్లడ్ రిలీఫ్ ఫండ్

- కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల యుగంధర్





**ఖమ్మం, నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 22:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఖమ్మం నగరంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు,ఈ పర్యటనలో భాగంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్లడ్ రిలీఫ్ ఫండ్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకస్మాత్తుగా వచ్చిన వరదలతో నష్టపోయిన చివరి బాధితుని వరకు ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే రెండేళ్ళలో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి ఖమ్మం పట్టణాన్ని వరద రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని,వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేటందుకు శ్రీ చైతన్య విద్యా సంస్థలు తన వంతు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు భవిష్యత్తులో ఎటువంటి సహకారం కావాలన్న తోడుగా వుంటామని అన్నారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో వరదల్లో నష్టపోయిన విద్యా సంస్థల అధ్యాపకులకు,బోధనేతర సిబ్బందికి నిత్యావసర వస్తువులతో పాటు నగదు చెక్కులను అందించారు అంతే కాకుండా వరదల కారణంగా నోటు పుస్తకాలు,టెస్ట్ బుక్స్ కోల్పోయిన విద్యార్థులకు పుస్తకాలు అందించారు. స్థానిక 41 వ డివిజన్లో తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో,అల్ సాధ్ సారథ్యంలో వరద బాధిత విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్ర్యమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అశ్రీఫ్,యలనాటి కోటేశ్వరరావు,అల్లే సాయి కిరణ్,నల్లమోతు లక్ష్మణ్,నరుకుల్ల రాధాకృష్ణ,పాలకుర్తి నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.